# క్రొత్త నిబంధనతో పనిచేయుట

## Working Out the New Covenant

**వాక్యభాగము:** యాకోబు 1:19-27.

**ఎ. ఉపోద్ఘాతము:**

"ఆదామునందు" పరిపక్వత చెందిన ప్రజలను పుట్టించుట దేవునికి ఆవశ్యక మనుటకు కారణం, మనుష్యులు మంచి, చెడులను ఎరిగియుండుటయే. పిల్లలు యౌవన దశలోనికి ప్రవేశింపకముందు, వారు రూపుదిద్దుకొంటున్న సంవత్సరాలలో ఏది మంచో, ఏది చెడో రెండు పెద్ద జాబితాలు తయారు చేసికొనుటలో అభివృద్ధి చెందుతారు. అనుకూల బోధలు నేర్చుకొను దశలో తలిదండ్రులు వారి జాబితాలను పిల్లలకు సరఫరాచేస్తారు. చాలా చిన్న వయస్సులోనే పిల్లలు న్యాయాన్ని గూర్చి సహజ చైతన్యం కలిగియున్నప్పటికి, వారు పుట్టిన సంస్కృతి ద్వారా వారి విలువలు మలచబడ వచ్చును. ఒక దశలో వారి మనస్సాక్షి మరియు మనస్సు న్యాయస్థానపు గదిని పోలిన ఒక దృశ్యాన్ని నిలుపు కొంటాయి (రోమా 2:15). వారి మంచి చెడుల జాబితా నను సరించి వారి ప్రవర్తనను గూర్చి వారు బాధ్యత వహిస్తారు. వారి జ్ఞాపకాలలో నిజ జాబితాను వారు కలిగి లేకపోయినప్పటికి, వారు ఎదుర్కొంటున్న ప్రత్యేక విషయాలలో వారు మంచిని ఎన్నుకొనలేదని అనుకొన్నప్పుడు వారి మనస్సాక్షి ఇంకా దోషారోపణ అను మచ్చకలిగియుంటుంది (రోమా 14:23; యాకోబు 4:17).

పరిపక్వత చెందిన ప్రజలందరూ వారి గత జీవితాలలో చెడునే ఎన్నుకొన్నట్లు ఎరిగి యుంటారు. అన్ని సమయాలలో వారు మంచిని ఎన్నుకొనుటలో తప్పిపోయారు కనుక వారి సొంత మనసాక్షులు దోషారోపణ చేత అణచబడ్డాయి. అతడు లేక ఆమె మనస్సాక్షి దోషారోపణతో ఉంటే, వారు దేవుని పిల్లలుగా అభివృద్ధి చెందటం అసాధ్యం; కాబట్టి దేవుడు తన సృష్టి యొక్క ఫలాలుగా ఉండునట్లు పాపులను కంటున్నాడు. కృపచేత క్రైస్తవులందరూ పొందే శ్రేష్టమైన మరియు సంపూర్ణమైన వరము పుట్టింబడుట (1:18). దేవుని వైపు నుండి చూస్తే అది ఉచిత బహుమానం కాదు. యేసు మన అందరి కొరకు మూల్యమును చెల్లించినాడు. ప్రస్తుతం క్రైస్తవులు దేవుని సృష్టియైన మానవజాతి నుండి అయనకు శక్తివంతమైన ఫలములుగా ఉంటారు.

మన ఆత్మీయ పుట్టుకల తరువాత క్రైస్తవుల జీవితం యొక్క తరువాతి దశతో యాకోబు తన పత్రికను ప్రారంభించినాడు. ఈ దశ ఆయన రాజ్యము కొరకు పరిపక్వత చెందిన పిల్లలను అభివృద్ధి పరచుటకు దేవుని ప్రణాళిక. విశ్వాసపరీక్ష, ఓర్పును వృద్ధిపరచుకొనుటకు, పరిపక్వత చెందుతున్న దశలో, పిల్లలను అభివృద్ధి పరచుట కొరకు సూత్రముగా ఉంటుంది (యాకోబు 1:2-4). విశ్వాసము, కేవలం దేవుని వాక్యము చదువుట కంటె ఎక్కువ అర్థమిస్తుందని యాకోబు యొక్క అవగాహన. పరీక్షకు స్పందించుటలో సరియైన ప్రవర్తనను పుట్టించుటకు తప్పిపోయిన విశ్వాసము, నీతిమంతులుగా తీర్చబడుట అను బోధలో పనిచేయదు (యాకోబు 2:14-26). క్రైస్తవులు, క్రైస్తవులు మాత్రమే, తండ్రి యొద్ద నుండి "శ్రేష్టమైన మరియు సంపూర్ణమైన" ఇతర వరములు పొందుట కొరకు ఎలా నీతిమంతులుగా లెక్కించబడతారో అనునదే విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట (రోమా 5:21).

మన సహజ కోరికలలో ఒకటి లేక అంతకంటె ఎక్కువ తృప్తిపరచబడుట కొరకు, క్రైస్తవ విశ్వాసము నిరీక్షణను కలిగి ఉంటుంది. ఉదాహరణకు, అబ్రాహాము దేవుడు వాగ్దానము చేసిన ఒక దాని కొరకు, తనుకోరుకొన్న స్థాయిని పొందు అవసరతను తృప్తి పరచుకొనుటకు నిరీక్షించాడు. తన సాధనలో దేవునితో సాంఘిక అంగీకారము పొందుటకు కూడ అతడు కోరుకొన్నాడు. గురిని సాధించుట మరియు ఆ గురిని సాధించిన స్థితిలో ఇతరుల ద్వారా అంగీకరింపబడుట చేత ప్రజలు మహిమను పొందుతారు. దేవుడు అబ్రాహాము యొక్క విశ్వాసమును పరీక్షించాడు. అతని విశ్వాసమే అతని నిరీక్షణకు "ఆధారమిచ్చినది" హెబ్రీ 11:1లో విశ్వాస "మనునది" (sub-stance) గ్రీకులో huspostatsis అని తర్జుమాచేయబడినది. అది hupo మరియు stasis అను రెండు మాటలతో రూపొందినది. దాని అర్థం hupo = under & stasis = standing; under-standing = జ్ఞానముగల. క్రైస్తవులు దేని కొరకు నిరీక్షించుచున్నారో దానియందలి విశ్వాసము, ఓర్పుతో స్థిర నిశ్చయముతో, నిరీక్షించుచున్న దానివైపు కదలుటకు బలాన్ని ఇస్తుంది (రోమా 8:24, 25). విజయవంతమైన అబ్రాహాము విశ్వాస పరీక్ష అతని ప్రవర్తనలో తెలియపరచబడినది.

**బి. పాఠము**

1. **వాక్యభాగము: 1:19-21.** ఓర్పు పనిచేస్తుంది. వినుటకు వేగిరపడవలెను. మాట్లాడుటకు నిదానించవలెను. కోపపడుటకు నిదానించవలెను. మన కోపము "రేగినప్పుడు" మన జీవితాలలో మన ఓర్పు పని చేసే స్వాధీనాన్ని కోల్పోతుంది (ఎఫెసీ. 4:26). విశ్వాస పరీక్ష అను దేవుని క్రమశిక్షణ ద్వారా మన ఓర్పు అభివృద్ధి చెందినప్పుడు, మనలో దేవుని నూతన నిబంధన యొక్క పనిలో, ఓర్పు యొక్క క్రియ తెలియపరచబడుతుంది. దేవుని వాక్యము విశ్వాసులైన క్రైస్తవుల హృదయాలలో, మనస్సులలో నాటబడుతుంది. మనము క్రీస్తు మనస్సును అభివృద్ధిపరచుకొంటాము (1 కొరింథీ. 2:16). దేవుడు కోరుకొనిన నీతియుక్తమైన జీవితం మన అలవాటు అవుతుంది. ఈ విధముగా క్రైస్తవులు యేసుయొక్క స్వరూపములోనికి మార్చబడతారు (రోమా 8:29). ఇది "క్రీస్తునందు" విశ్వాస పరీక్ష

ప్రణాళికలో భాగం కాబట్టి, మనం "శ్రమలు ద్వారా శిక్షింపబడినపుడు," అది "నిష్కళంకమైన ఆనంద మని ఎంచుకొంటాము" (రోమా 5:3; 2 తిమోతి 3:12-15; హెబ్రీ. 12:5-7).

దేవుని సృష్టి యొక్క "ప్రథమ ఫలాలు" ఆయనను ప్రేమించే క్రైస్తవులు. ఎందుకంటె, ఆయన మనకు శ్రేష్టమైన మరియు సంపూర్ణమైన వరములను అనుగ్రహిస్తాడు (యాకోబు 1:12; రోమా 8:28; 1 కొరింథీ. 2:9). దేవుడు పరిశుద్ధుడు కాబట్టి ఆయన పిల్లలు పరిశుద్ధులైయుంటారు (1 పేతురు 1:15, 16). దీని అర్థం మనం సమస్త దుష్టత్వమును దుర్నీతిని విసర్జించుట ద్వారా లోకం నుండి మచ్చలేని వారముగా మనలను మనం ఉంచుకొనుట. మనము "ఆదామునందు" ఉన్నాము కాబట్టి, మనం దురాశపడే అవకాశం ఉంది కాబట్టి, ఇది సవాలుతో కూడికొన్నపని అవుతుంది. దేవుడు కోరుకొనిన నీతియుక్తమైన జీవితాన్ని అభ్యసించాలని కోరుకుంటాము; కాబట్టి, మనం మన కోపముతో వ్యవహరించ వలెను (కొలొస్స. 3:8-10). ఇది, మనం విజయవంతమైన "విశ్వాసపరీక్ష" అనుభవాలలో అభివృద్ధిచెందినప్పుడు, "మరణము వరకు ఓర్పు"తో ఉండుటను కోరుకొంటుంది (యాకోబు 1:12; ప్రకటన 2:10).

2. **వాక్యభాగము: 1:22-25.** కొందరు ఇలా చెప్పటం విని ఉంటారు, "నేను ప్రతిదినం నా బైబిలు చదువుతాను, వారం మధ్యలో నిర్వహించె బైబిలు తరగతులతో సహా సంఘ కూడికలన్నింటికి హాజరవుతాను." ఇది గంభీరమైన వాక్యము, అయినప్పటికి, యాకోబు మిమ్మును మీరు మోసపుచ్చుకొనవద్దు" అని చెబుతున్నాడు. సంఘముతో కూడుకొనుట, ప్రతి దినం బైబిలు చదువుట సమయం వృధాఅని అతను చెప్పటం లేదు. అతడు "అద్దములో ముఖము చూచుకొను" ఉపమానమును సూచిస్తున్నాడు. ఉపమానము అనగా రెండు పోలికలేని విషయాలను పోల్చి చెప్ప అర్థాలంకారము.

ప్రజలు సాధారణంగా గృహాన్ని వీడి బయటకు వెళ్ళేటప్పుడు తమ్మును తాము అద్దములో చూచుకొంటారు. ఎక్కడైనా అద్దము కనిపించిందంటే, వెంటనే మరొక్కసారి అద్దములో చూచుకొంటారు. కొందరు స్త్రీలు తమ వెంట అద్దాలు తీసికొనిపోతారు. ఎందుకు? వారు ఇంటిని వదిలినప్పుడు ఎలా ఉన్నామో అలాగే ఉన్నామో లేదో అని చూచుకొనుటకు. ఆయన ఉపమానములో యాకోబు ఈ దృశ్యాన్ని వాడాడు. మనలో "వాక్యము నాటబడి" దాని ద్వారా రక్షింపబడ్డామని మనమెలా తెలిసికొంటాము (యాకోబు 1:21)? లేఖనాలలో మనము చదివే దానిని బట్టి మన వ్యక్తిగత ప్రవర్తన కదిలింపబడినప్పుడు మాత్రమే మనము దేవుని పిల్లలమని, క్రైస్తవులు వారిని గూర్చి వారు సాక్ష్యము కలిగియుంటారు. మన ప్రవర్తన మనమెవరము అనే సంగతిని తెలియ జేస్తుంది. అబద్ధికులు అబద్ధమాడతారు, దొంగలు దొంగిలిస్తూ ఉంటారు. (మార్కు 7:20-23). దేవుని పిల్లలు మొదట మన గుర్తింపును విడిచిపెట్టక పోయినట్లయితే, అబద్ధమాడరు, దొంగతనం చేయరు.

మన ప్రవర్తన, వాక్యము మన హృదయాలలో, మనస్సులలో నాటబడి ఉందనుటకు సూచన అని యాకోబు చెబుతున్నాడు (మత్తయి 7:24). "వాక్యము నాటబడిన" ఫలితంగా మనం మన అలవాట్లను రూపొందించు కొంటాము, అవి మన మెవరమో తెలియజేస్తాయి. అదే మన గుర్తింపు. క్రొత్త నిబంధనలో జీవనియమమైన, "లేఖనాలలో కనుగొనబడిన ప్రాముఖ్య మైన ఆజ్ఞకు" క్రైస్తవులు అణకువగలవారైయుంటారు యాకోబు 2:8; 1 కొరింథీ. 9:21; రోమా 8:1; హెబ్రీ. 8:10). దేవుని పిల్లలుగా జీవించుటకు మనం స్వతంత్రుల మయ్యాము (1 కొరింథీ. 7:22; ఫిలిప్పీ. 2:14-16; 1 పేతురు 2:16). "స్వాతంత్ర్యము నిచ్చునియమము," మూలముగా మన శక్తిని, మరియు పరిపక్వత చెందిన వారముగా మనము పని చేసేవిధానమును మరియు సంపూర్ణ వ్యక్తులు-దేవుని కుమారులు అగుటను వివరిస్తుంది.

ఇది స్వాతంత్ర్యము నిచ్చు నియమము ఎందుకంటె, నిత్యజీవములోనికి నడిపించినట్లుగా అది మనలను జీవములోనికి నడిపిస్తుంది, మరియు మనలను చెరపట్టుకుపోయే వాటి నుండి మనలను స్వేచ్ఛగా ఉంచుతుంది. తోటమాలికి ప్రకృతి ధర్మం ఎలా పనిచేస్తుందో ఇదలా పని చేస్తుంది. విత్త నములోను, మొక్కలోను ఎదిగి ఫలించే శక్తిని దేవుడే రూపొందించాడు. విజయవంతమైన తోటమాలులు దేవుని ద్వారా ఇవ్వ బడిన ప్రకృతి చట్టాన్ని అర్థం చేసికొని, మొక్కలకు దానిని అన్వయిస్తారు. మొక్క శక్తివంతమైన ఫలాలు ఫలించుటకు ప్రకృతి దానికి స్వేచ్ఛనిస్తుంది. మార్కు 4:26-29 మరియు లూకా 13:6-9 లోని ఉపమానాలలో యేసు వాడిన ఉపమాలంకారాన్ని ఒక వేళ యాకోబు ఆలోచిస్తూ ఉండి ఉండవచ్చును.

3. **వాక్యభాగము: 1:26,27.** ఈ వాక్యభాగములో భక్తి (religion) అనుమాట threskos అను గ్రీకు మాటనుండి తర్జుమాచేయబడింది. threskos అపొ. కార్య. 26:5 మరియు కొలొస్స. 2:18లో కనిపిస్తుంది. ఇది క్రైస్తవ భక్తి యొక్క బయటి విషయాలకు సంబంధించినదిగా కనిపిస్తుంది. "సంపూర్ణ విశ్వాసము"చేత జీవించు క్రైస్తవుల యొక్క భక్తికి మరియు "మోసకరమైన భక్తి"కి మధ్య ఉన్న తేడాను నొక్కిచెప్పుటకు యాకోబు ఈ మాటను ఉపయోగించి ఉంటాడు (యాకోబు 2:22, 23). ఈ వాక్యభాగములో అది "దేవుని యందు భక్తి" అని అర్థమివ్వవచ్చును. "భక్తి" అని యాకోబు వాడిన మాట యొక్క సందర్భం, "నిష్కళంకమైన" అను మాట ద్వారా అర్థంచేసికొన వచ్చును. భక్తికి సంబంధించిన

ప్రతిది నిష్కళంకమైనది కాదని ఇది సూచిస్తుంది. నోటిని అదుపులో ఉంచుకొనుటను గూర్చి చెప్పబడిన వాక్యము, యాకోబు స్థాపించాలనుకొన్న సూత్రము కొరకు సందర్భాన్ని స్థాపించుటకు సహాయపడవచ్చును. మనం చెప్పే దానికి చేసే దానికి మధ్య సంబంధం ఉంటుంది. వారి భక్తి యొక్క విలువను గూర్చి ఈ సంబంధం వారితో మాట్లాడుతుంది. యాకోబు 1:27లో ఉన్న నిష్కళంకమైన (pure) అనుమాట katharos అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. దాని అర్థం 'శుద్ధి' చేయబడి యుండుట. "మాలీన్యము తనకంటకుండ" (undefiled) అను మాట amiantos అను గ్రీకు మాటనుండి తర్జుమా చేయబడినది. దీని అర్థం అపరిశుభ్రత నుండి స్వేచ్ఛగా నుండుట. amiantos హెబ్రీ. 13:4లో కూడ కనిపిస్తుంది.

**సి. దయచేసి క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము**

1. ఒక్కమాటలో, ఎలాంటి ప్రవర్తనను దేవుడు కోరుకొంటున్నాడు?
2. క్రైస్తవులు ఓర్పు యొక్క క్రియా ఫలితాన్ని కోయుటకు, ఒక "వేగిరపడు," రెండు "నిదానించు" అభ్యాసాలు మనం అభివృద్ధి చేసికొనవలసిన అవసరం ఉంది. దయచేసి ఈ మూడు అభ్యాసాల జాబితా వ్రాయుము.
3. ప్రజలు శ్రమలనుభవిస్తున్నప్పుడు కోపమెలా పనిచేస్తుంది? ఓర్పు యొక్క క్రియ ఎలా వ్యత్యాసం?
4. యాకోబు 1:21లో క్రొత్త నిబంధన ఎలా పెట్టబడినదో వివరించండి. చూడు హెబ్రీ. 8:10-12.
5. 25వ. వచనములో "ధన్యుడు" అను మాటకు తర్జుమా చేయబడిన గ్రీకు మాటను యేసు మత్తయి 5:3-10లో తన ఎనిమిది ధన్యతలను చెబుతూ వాడాడు. అది "సంతోషము" అని తర్జుమా చేయవలసినది, ఎందుకంటె అది ఈ అర్థాన్ని కలిగి ఉంది. యాకోబు ఉపయోగించిన "ధన్యుడు"అను మాట యొక్క సందర్భమును ఉపయోగించి సంతోషకరమైన వ్యక్తిని వర్ణించుము.
6. ప్రకృతి ధర్మానికివలె "స్వాతంత్ర్యమునిచ్చు సంపూర్ణ నియమము" ఎలా ఉంటుంది?
7. దేవుడు మనలను సృజించిన పద్ధతికి సంబంధించి, సంపూర్ణమైన నియమము స్వాతంత్ర్యము నిచ్చు నియమము ఎలా అయింది?
8. దేవుని వాక్యమును వినువాడు "మాత్రమే" అయి ఉన్నా ఒక క్రైస్తవునికి మరియు అద్దములో అతడు/ఆమె తన ముఖమును చూచుకొనిన తరువాత వారు ఎలా ఉంటారో మర్చిపోయే వ్యక్తికి మధ్య ఉన్న పోలికలను వివరించుము.